


**"వ్యభిచారం నాకు మహా ఇష్టం!"** — ఆమాట బాకులా మారి ఒక్కసారిగా డాక్టర్ గుండెనుంచి దూసుకుపోయింది.

"వ్యభిచారంకోసం నేను పుట్టానో లేక నాగూర్చే వ్యభిచారం పుట్టిందో తెలీదుకాని, స్త్రీపొందు లేకపోతే నేను జీవించలేను. ఆ సుఖానికి ముందు సారా తాగితేనేగాని, నాకు ఆనందం ఉండదు. అది నాకు నీళ్లప్రాయం. దాహం వేసినప్పుడు నేను నీళ్లు తాగను. దాన్నిబట్టే నా వ్యభిచారం మీరు గ్రహించుకోవచ్చు. నాకు వైద్యమంటే కిట్టదు. రోజూ నా భార్య చేసే గోల భరించలేకపోతున్నాను. కాని దానిమాట మన్నించి, మీ వద్దకు రాలేదు. నాకే ఈ ఉద్దేశ్యం పుట్టింది. నా జీవితాంతం ఏదో ఒక స్త్రీ సన్నిధిలో ఉండాలని నిశ్చయించుకున్నాను. ఆ జీవితాన్ని పొడిగించుకోవడానికి ఆరోగ్యం అవసరమని గ్రహించాను. అంతేకాని నాభార్య మాట మీద నా మనసు మార్చుకొని, ప్రపంచానికి భయపడి ప్రస్తుతం మీవద్దకు రాలేదని మరొక్కసారి మనవి చేస్తున్నాను."

నొసలు మీదికి ఎత్తి, ముడుచుకొన్న కనుబొమలు క్రిందికి దింపుతూ అన్న రాజా మాటలు వెయ్యి శూలాలై డాక్టర్ హృదయాన్ని చిత్తుగా కుళ్లబొడిచేశాయి.


సరిగ్గా పన్నెండు సంవత్సరాల క్రితం ఇవే మాటలు డాక్టర్ విన్నాడు. ఇంత కాలానికి మరోసారి వినవలసి వచ్చింది. అయితే, అప్పుడన్నది అబలగా రూపొందిన స్త్రీ.

చిల్లులు పడిన హృదయంతో ఏదో ఆలోచిస్తున్న డాక్టర్‌తో, "నాకు వైద్యం చేస్తారా?"

## మీకు చాలా ఉపయోగం

తేలు కుడితే కిళ్లీలో కుంకుడుగింజ పప్పు నమిలితే బాధ వెంటనేపోతుంది. నిత్య జీవితాని కువయోగించే ఇలాంటి 200 అద్భుత రహస్యాలు 'చేతిపనులు' పుస్తకంలో ఉన్నాయి. అతి చౌకగా మంచి బలానికి, పిప్పనంటి పోటుకి, మొటిమలకు, మూలశంఖకు, శరీర నొప్పులకు, నరాల బలహీనతకు, గుండె బలానికి, వాతాన్ని పోగొట్టేవి, ఇలాంటివెన్నో సులువుగా, స్వంతంగా చేసుకొనే పద్ధతు లందున్నాయి. ఇంకా అత్తర్లు, తలనూనెలు, సబ్బు, స్నో, టూత్ పేస్టు, పౌడర్లు మొద లయినవెన్నో చేసేవద్ధతు లున్నాయి. 'చేతిపనులు' అనే ఈ పుస్తకం చాల ఉపయోగమైన దిగా ఉన్నదని 3—8—52 ఆంధ్రప్రభ వ్రాసింది. వెల: రు. 3-50 న.పై. పోస్టు ఖర్చులు ఉచితం. ఇవి క్రిందిచోటమాత్రమే దొరుకును. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టులో వెంటనే మీకుకూడా ఒక పుస్తకం పంపబడును.

COMET



SAFETY COOKER

10,000 పైబడి గృహిణులు ఇప్పుడు

### కామెట్ సేఫ్టీ కుక్కరును

సునాయాసంగాను, త్వరగాను, మరియు నిరపాయంగాను, తక్కువ ఖర్చుతో వంటచేయుటకు వాడుచున్నారు. ఇది సౌదానియొక్క పనితనమునకునిదర్శనము.

ప్రతిచోట దొరకును.

టోకు వ్యాపార వివరాలకు:

రోషన్ ఇండస్ట్రీస్,

21, బేకరు వీధి, మద్రాసు-1.

Approved by Govt. of Madras Regd. No. 551|PR|506|020|04

SWASTIK

## జర్మెక్స్


చర్మ వ్యాధులకు




ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు నివారించగలదు.

విటిల్స్ ఓరియంటల్ ఫామి & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.

పండ్లను మెరయునట్లు చేయుటకు,
నోటిని శుభ్రపరచుటకు,
వైటోడెంటునే వాడండి.




శ్రీవత్స కెమికల్స్ అండ్ డ్రగ్స్
ప్రైవేటు లిమిటెడ్, మదరాసు-30.

NAVIN.


## సాలెగూడు

అని ప్రశ్నించాడు రాజు. ఆ ప్రశ్నతో డాక్టర్, రాజు ముఖంలోకి సూటిగా చూశాడు. ఆ ముఖంలో ఎక్కడా జీవకళ లేదు. రెండు సంవత్సరాలక్రితం ఒకరోజు చూసిన ఆ స్త్రీ ముఖం మనసులో మెదిలింది. డాక్టర్ పెదవుల మీద చిన్న విషాదపు నవ్వు కెలకవేసింది.

"నీకు వైద్యం అనవసరం!" అన్నాడు.

"ఏం.....?"

"ఒక నెల రోజుల్లో నీవు చనిపోతావు."

"డక్టర్.....!"

గట్టిగా రాజు అరిచిన ఆ కేకతో హాలంతా దద్దరిల్లిపోయింది. మరుక్షణం రాజు బయటికి వచ్చేశాడు. మెట్లుదిగి నడక వేగాన్ని హెచ్చించాడు. ఉక్రోషం పట్టలేక పళ్లు పటపట కొరికాడు. జీవంలేని కళ్లు కుంకుమ రంగులోకి వచ్చాయి. నరనరాల్లోనూ వేడి నశిస్తూన్న రక్తం ఒక్కసారిగా భగ్గుమని మండింది. వక్షస్థలం ముందు కురుకుతున్నది. బరువుగా పడుతున్న రాజు అడుగుల ధ్వని తాటితోపుకు కొద్ది దూరంలో ఉన్న గుడిసెముందు ఆగిపోయింది.

"వెంకన్నా, వాలుగ్లాసులు పంపించరా...."
సింహంలా గర్జించాడు.

నోట్లో చుట్ట ఎర్రగా కాలుతూ, నల్లని మీసాల మొహం గుడిసెనుంచి బయటికివచ్చింది.

రాత్రయినా చంద్రుని వెలుగులో ప్రకృతంతా ప్రశాంతంగా ఉంది. రాజు కాస్త దూరంగా ఉన్న మామిడిచెట్టు క్రిందకు దారితీశాడు. చంద్రకాంతిని చెట్టు ఆకులు అడ్డగిస్తూ క్రిందస్థలాన్ని చీకటిచేసినా, ఆకుల సందులమండి అక్కడక్కడా వెలుగు ప్రసరిస్తూనే ఉంది.

"లచ్చీ....! రాజబాబుగా రొచ్చేరే....!"

మామ పిలుపుతో గుడిసెలోంచి మట్టి ముంత, గాజుగ్లాసు పట్టుకొని బయటికి వచ్చింది లచ్చి.

"చెట్టుకాడ కట్టుకెళ్లే.... ఈలోప నేను తోసవతలు బట్టి కెళ్లొత్తాను...." అంటూ వెళ్లిపోయాడు మీసాలమామ.

లచ్చి చెట్టువైపుకు నడిచింది. ఘల్లుఘల్లుమనే లచ్చి కాలిమువ్వల పట్టాల చప్పుడికి చెట్టు మీద కునుకుతున్న ఒంటి కాకి ఎగిరిపోయింది. చెట్టుక్రింద నీడకు లచ్చి మసగ్గా కన్పిస్తున్నా ఆకుల సందుల వెలుగులో దాని కళ్లు మిలమిలమంటున్నాయి. నల్లని కనుబొమలు నిగనిగమన్నాయి. తెల్లని నుదురుమీది కుంకుమ బొట్టు రక్కసిలా భగ్గుమంది.

లచ్చి పల్లెదయినా దాని కళ్లను చూస్తే కామించే ఏ మగవాడికైనా లచ్చిమీద పిచ్చెనైన కోరిక కలగడం సహజం. దాని కళ్లు రాజును

రోజా మత్తెక్కిస్తూనే ఉన్నాయి. కాని అంత కంటె మత్తయిన దాని మామ మీసాలు అడ్డు వస్తున్నాయి.

"ఏం లచ్చీ... ?"

"యేటి ?"

"నీ మావేడే ..?"

"యేటీ.....?"

"నీ మొగుడు...?"

"బట్టీకాడ కెళ్ళాడు."

"తోపవతలకేనా...."

"ఆ....."

"అయితే రావడానికి రెండు గంటలు పడుతుంది....."

"ఊ....."

"ఆడొచ్చేవరకు నీకు భయంకదూ....?"

"నాకేటి భయం....."

"నీ మొగుడొచ్చేదాకా నన్నుండమంటావా?" అది రాజా మొహంలోకి వింతగా చూసింది.

"ముందర తాగు—నాను గుడిసికెళ్ళాలి..."

"పొదువుగానిలే... ఇలా చూడు... రేపు నీకు చీర తెచ్చిపెట్టనా?"

"నా మావ మక్కెలు ఇరగదన్నుతాడు."

"ఎవర్ని.....?"

"ముందు నిన్నే..."

"పోనీ నువ్వు నాకోటిస్తావా....?"

"యేటీ....?"

"నువ్వు....!"

రాజా నెత్తిమీద మట్టిముంత భళ్ళుమంది. రాజా అగ్గిభరాటాలా లేచాడు. తన ఇనుపహస్తాలు లచ్చిని అడ్డగించాయి. లచ్చి నడుంచుట్టూ రెండు చేతులూ పోనిచ్చి దగ్గరకు లాక్కున్నాడు. లచ్చి వక్షోజాలను తన వక్షస్థలానికి గట్టిగా అదుముకున్నాడు. రాజా కౌగిటిలో లచ్చి నిలువునా నలిగిపోతున్నది. దాని పెదవులు వణుకుతున్నాయి. రాజా పెదవులు దాని పెదవుల్ని చుంబించబోయాయి. బలిష్ఠమైన లచ్చి పళ్ల మధ్య రాజా పెదవులు చితికిపోయాయి. రాజా పట్టు స్వాధీనం తప్పింది. అదే సమయంలో అతని చెంప ఛెళ్ళుమంది.

• • •

ఛెళ్ళుమన్న చెంపను చేత్తో అదుముకున్న ఆనాటి మొదటిరాత్రి దృశ్యం రాజా వెళ్ళిపోగానే డాక్టర్‌కు గుర్తుకు వచ్చింది.

భార్య చనిపోయిన నాటికి డాక్టర్‌కు నలభై సంవత్సరాల వయస్సు. పెద్దలంతా రెండవ పెళ్లి చేసుకోమని బలవంతం చేసినప్పుడు, వైజాగ్‌లో ఆఖరు సంవత్సరం డాక్టర్ కోర్సు చదువుతున్న, ఇరవైమూడు సంవత్సరాల కొడుకు, కళ్లముందు కనిపించాడు.

నాలుగు సంవత్సరాల కూతురు తన దగ్గర కంటూ వచ్చి "నాన్నా! అమ్మ మళ్లీ రానేరాదా.. ?" అని అడిగింది. డాక్టర్ గుండె పగిలిపోయింది. హృదయానికి గాఢంగా హత్తుకున్నాడు.

**లాలసత్వం జయించాలనడం మాటలలో మాత్రమే ఉండేది. లొంగి సంపాదించగలిగే సుఖానికి అవధులులేవు. జీవితం నాశనమైనా ఆ సుఖాపేక్ష నశించదు. ఆ స్థితికూడా అధిగమించిననాడు తిరిగి మానవత్వం ఉదయిస్తుంది.**

తన పాపకు ఏవైపునా తాతగారు లేరు. డాక్టర్‌కు అదే పెద్ద బాధైపోయింది. కొడుకు వయసు వచ్చినవాడు. పైగా దూరంగా ఉంటున్నాడు. ఇక మిగిలింది తనూ, పాపా ఆ ఇద్దరిని ఆదరంగా చూసే ఆడది లేదు. ఆడదంటే లక్ష్మి. ఆ లక్ష్మి లేకపోతే ఇంటికి వెలుగులేదు. ఆ వెలుగు లేకపోతే ఇంట్లో అంతా చీకటి. ఆ చీకటిలో అంతా అశాంతే కాని శాంతి ఎక్కడిది?

ఒక శుభముహూర్తానికి డాక్టర్ పెళ్లి నిశ్చయమయింది. పెళ్లిరోజు డాక్టర్ మంగళ సూత్రం కట్టే సమయాన పెళ్లికూతురు మొహంచూసి సూత్రం కట్టడం మాని కొద్ది క్షణాలు నిశ్చేష్టుడైపోయాడు.

తనకు నిశ్చయించిన అమ్మాయికి సుమారు ఇరవైఎనిమిది సంవత్సరా లుంటాయని, బీదరికంతో ఇంతవరకు వివాహం కాలేదని పెద్దలు తనతో చెప్పిన మాట. అందుకే మెడ దగ్గరకు వెళ్లవలసిన హస్తాలు మొహంముందే ఆగిపోయాయి.

ప్రక్కవారు తొందర చేశారు. డాక్టర్ ఆమె మొహంలోకి సూటిగా చూశాడు. ఎక్కడా విచారరేఖ కనిపించలేదు. అయినా మనసు ఎందుకో వెనకాడింది. వెనకాడితే ఆమెను మరోవిధంగా అన్యాయం చేసినవాడు కావచ్చు. ఏమైనా, సమయం మించిపోయింది. ఆమె మెడలో మూడు ముళ్లూ పడిపోయాయి.

తన గదిలో కూర్చొని పాపను జోకొడుతూ నిద్రిస్తూన్న డాక్టర్‌కు "అమ్మాయి మీకోసం ఎదురు చూస్తున్నది" అన్న ఒక స్త్రీ పిలుపుతో, గుండె ఘల్లుమంది.

"అలాగేనండి...." అన్నాడు.

"పాపని నేను తీసుకువెడతానండి" అందావిడ.

"వద్దండి. పాప నాతోనే ఉంటుంది. ఫర్వాలేదు....." అన్నాడు. ఆవిడ వెళ్లిపోయింది. ఆరోజే మొదటి రాత్రి. తనకు క్రొత్తకాదు. కాని మనసు అంగీకరించడం లేదు. అతికష్టం మీద డాక్టర్ పై లేచి నిద్రిస్తున్న పాపను భుజంమీద వేసుకుని హాల్లోకి వచ్చాడు.

అవతలిగది ముందున్న స్త్రీలు వెళ్లిపోయారు. డాక్టర్ అవైపు నడిచాడు. తలుపు తెరిచి లోపలకు చూశాడు. మంచం దగ్గర వెనుదిరిగి ఉన్న భార్యను చూడగానే తన మొదటిపెళ్లి రాత్రి మొదటి భార్య గుర్తుకు వచ్చింది. అప్పుడు తనకు చిన్న వయస్సు. డాక్టర్ కళ్లు చెమ్మగిల్లాయి. లోపలకు వెళ్లి తలుపు గడియవేశాడు. మెల్లిగా మంచం దగ్గరికి వెళ్లాడు.

**జి. శ్రీరామారావు**

పాపను మంచంమీదవేసి వెనుదిరిగి ఉన్న భార్య భుజంమీద చేయివేశాడు. ఆమె వెనక్కు తిరగడం, చెంప ఛెళ్ళుమనడం ఒకేసారి జరిగాయి. ఆమె భుజంమీద వేసిన చేత్తోనే ఛెళ్లుమన్న తన చెంపను ఒత్తుకున్నాడు. కాళ్లక్రింద భూమి తిరగబడినట్టయింది. ఆపాదమస్తకం కంపించిపోయిన డాక్టర్ కళ్లకు ఆమె సాక్షాత్తు మహాకాళిలా కన్పించింది. నిలువునా స్తంభించి పోయి చాల క్షణాలవరకు తనకు తాను గుర్తుకు రాలేదు.

మంచంమీది పాపను తిరిగి భుజంమీద వేసుకొని చకచక నడుచుకుంటూ గుమ్మం వద్దకు వెళ్లి ఆగిపోయాడు. ఎందుకో వెనక్కు తిరిగి నాలుగడుగులు ముందుకు వేశాడు.

"లక్ష్మి.....!" అని పిల్చాడు.

"నాపేరు లక్ష్మి కాదు." ఆమె జవాబు చెప్పింది. డాక్టర్ కొద్ది క్షణాలు ఆగాడు.

"అది నా మొదటి భార్య పేరు...."అన్నాడు.

"చచ్చిపోయిన ఆవిడని నాతో పోల్చడం మంచిదికాదు. నాపేరు నళిని" అంది.

"క్షమించు. ఇంతవరకు నీపేరు నళినని కూడా నాకు తెలీదు. నీకు ద్రోహంచేసిన మాట నిజమే. కాని తుచ్ఛమైన కామానికి లొంగిపోయి, పడుచుపిల్లతో పరుగెడదామని నేనెప్పుడూ కోరుకోలేదు. ఇటువంటి రోజు వస్తుందని ఎప్పుడూ ఊహించనూలేదు."

కాస్సేపాగి తిరిగి అన్నాడు:

"ఏది ఏమైనా, పెద్దలు నన్నిమోసంచేశారు. నీకు నేను అన్యాయం చేశాను. చేయరాని నేరం చేశాను. నేరంచేసిన ప్రతివాడూ శిక్ష అనుభవించడం ధర్మం. ఆ శిక్ష నాకు ఈరోజునుంచి ప్రారంభమైంది."

అక్కడనుండి వెళ్లబోయి, "ఆగండి" అనే ఆమె పిలుపుతో ఆగాడు.

"నాకు అన్నివిధాల అన్యాయం జరిగింది. దానికి కారకులు నా తల్లిదండ్రులనుకున్నా, ముఖ్యంగా మీరు. మీమూలంగానే నా బ్రతుకు నాశనం అయిపోయింది. నాకిష్టం లేకపోయినా నన్ను రాచి రంపానపెట్టి, ఈ పెళ్లి జరిపించారు నా పెద్దలు. అయినా, నా పెద్దల సంగతి నా కనవసరమని, దానికి నాంది మీరని, నన్ను బలవంతంగా నా పెద్దలు అంగీకరింపజేసినప్పుడే అనుకున్నాను.

"మీరన్నట్టు మీరు తప్పక శిక్ష అనుభ

వించాలి. నేను రావడంకూడా అందుకే వచ్చాను. నా జీవిత నాశనానికి కారకులైన మిమ్మల్ని పూర్తిగా నాశనంచేసిగాని ఈ ఇంట్లోంచి కదలను. చివరకు మీ వంశాన్నికూడా నేలమట్టం చేస్తే గాని నేను చావను."

ఎంతో ఉద్రేకంతో అంది. ఆ మాటలతో డాక్టర్ చలించిపోయాడు.

"నేరం చేశాను కనుక తప్పక అనుభవిస్తాను. అప్పుడుగాని నేను చేసిన పాపానికి నాకు శాంతి కలుగదు. కాని ఒక్కమాట! ఏ పాపం ఎరుగని నా బిడ్డలమీద కక్ష కట్టకు. వాళ్ళు నీకేవిధంగానూ అన్యాయం చేయలేదు. నిన్ను కట్టుకున్న నేను కోరేదదే! ఎవరూ ఆశించని ఆశయాలతో ఉన్న నీతో, ఇదే ఆఖరిసారి నీతో మాట్లాడేది."

డాక్టర్ వెనక్కు తిరక్కుండానే సమాధానమిచ్చాడు.

"నేనూ కోరేది అదే. కాని ధర్మంగా నాకు రావలసిందానికి సమాధానం చెప్పండి" అంది.

"లక్ష రూపాయల ఆస్తి ఉంది. అది నీపేరన వేస్తాను. ఉండటానికి ఈమేడ ఇస్తాను." కొద్ది క్షణాలాగి, "ఒకవిధంగా నీకు అన్యాయం చేసినా, ఈవిధంగానైనా నిన్ను సంతృప్తి పరుస్తున్నాను. ఇకనుంచి నేను సంపాదించే డబ్బుతో నాబిడ్డలను పోషించుకోగలను. ఆ భయం మాత్రం నీకు లేదు. అన్నీ రేపే జరిపిస్తాను. నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో" అన్నాడు.

డాక్టర్ అడుగులు విసురుగా వేసుకుంటూ బయటికి వచ్చేశాడు.

తండ్రి పెళ్లికి వచ్చిన కొడుకు రఘు మరుచటి రోజు వైజాగ్ వెళ్లిపోతూ తల్లివద్దకు వెళ్లాడు. ఆ సమయానికి ఆమె అద్దంముందు కూర్చొని తల దువ్వుకుంటూ ఏదో ఆలోచిస్తున్నది. ఆమె నేమని సంబోధించాలో అర్థం గాక కొన్నిక్షణాలు అలాగే నిల్చుండి చివరకు మనసు నెమ్మదిపర్చుకొని "అమ్మా....!" అన్నాడు.

ఏదో ఆలోచిస్తున్న నళిని ఆదిరిపడి వెనక్కు తిరిగింది. ఎదురుగా రఘూను చూసి అలాగే కూర్చుండిపోయింది. తనకంటె పెద్దవాడు 'అమ్మా!' అని పిలువడంతో ఒళ్లంతా జెర్రులు ప్రాకినట్లయింది. హృదయంలోని మంట, మనసులోని అసూయతో ఏకమై మనిషి కోపంతో ఎర్రబడిపోయింది.

నళిని పలకరించకపోవడంతో తనే తిరిగి అన్నాడు: "వెళ్లొస్తానమ్మా..." అని.

అగ్నికి ఆజ్యం పోసినట్లయింది నళినికి. "ముందు బయటికి పో....!" అని గట్టిగా అరిచింది.

రఘూకు ఏమీ అర్థంగాక బయటికి వచ్చేశాడు.

డాక్టర్ తన పాపను తీసుకొని తన తండ్రి కట్టించిన మేడపక్క పెంకుటింటికి వెళ్లిపోయాడు. అవ్వ్రతికూడా అందులోనే పెట్టాడు.

వైజాగ్‌లో ఉన్న రఘూకు ఒకరోజు తండ్రి

# పాలెగాడు

వద్దనుండి ఉత్తరం వచ్చింది.

"నాయనా రఘూ....

"నిన్ను విదేశాలకు పంపించాలని మీ అమ్మ అంటుండేది. ఆ కోర్కె తప్పక తీరుస్తానని మీ అమ్మ మరణించేముందు, మాట ఇచ్చాను. కాని బాబూ.... మీ అమ్మ చిట్టచివరి కోరికను తీర్చలేకపోతున్నాను నాయనా... నీకు, నీచెల్లెలికి అన్యాయం చేశాను. నా పాపానికి ప్రాయశ్చిత్తం లేదు. నిన్ను నేను కోరేది ఒక్కటే. ఇంత వయస్సొచ్చికూడా మంచి చెడులు ఆలోచించకుండా ప్రవర్తించిన నన్ను క్షమిస్తావని కోరుతూ.....

నీ

నాన్న."

తండ్రి పడుతున్న ఆవేదనకు ఆరోజంతా కుళ్లికుళ్లి ఏడ్చాడు, తండ్రిని అర్థంచేసుకున్న కన్నకొడుకు రఘు.

కొన్ని నెలలు గడిచాయి. ఒకరోజు....చీకటి పడిన బీచ్‌లో ఒంటరిగా కూర్చొని ఏదో ఆలోచిస్తున్న నళినికి, కొంత దూరంలో తన కారు దగ్గర డ్రైవర్ మసగ్గా కనిపిస్తున్నాడు. నెమ్మదిగా లేచి కారువైపుకు నడిచింది.

భుజంమీద ఎవరిదో చెయ్యిపడి డ్రైవర్ వెనక్కు తిరిగాడు. ఎదురుగా నళిని కనిపించింది. డ్రైవర్ గుండెలకు హత్తుకుపోయి అతన్ని గాఢంగా కౌగిలించుకుంది. డ్రైవర్ గెంటిన విసురుకు, దూరంగా పడిపోయింది. ఆ కుదుపుతో మత్తంతా ఒక్కసారిగా దిగిపోయింది.

"నీకు రక్తమాంసాలున్నాయా....?" అంది కోపంగా.

"రక్తమాంసాలున్నాయి కనుకే.... ఇంటి దగ్గర నాకోసం ఎదురుచూసే నాభార్య గుర్తుంది.



బంధితుడు

చిత్రం—ఎం. అజీజ్ (హైదరాబాద్)

అవి లేవు కనుకే తాళికట్టిన దేవుడులాంటి భర్తను మర్చిపోయి, మదం ఎక్కిన ఏనుగులా కొట్టుకుంటూ, ఆయన జీవితాన్ని నాశనం చేస్తున్నావు. నాసమాత్రం ఆయన భార్యనయిపోయావు. లేకపోతే నీ పీక నంపి పారేద్దును" అన్నాడు.

ఆ మాటలు గుండెలో గునపాల్లా గుచ్చుకున్నాయి.

"రాస్కెల్..." గట్టిగా అరిచింది.

"ఛీ! !! ఎందుకలా అరుస్తావ్. అరోడ్డున పోయే కుక్కకూడా అరవగలదు."

ఆమాట అంటూ వెళ్లిపోయాడు. ఆ రాత్రి నళిని షెడ్‌లో కారు పెట్టినమాట్రా గుమ్మం మెట్లమీద పడిపోయింది. వంటమనిషి పాపమ్మ పరుగున వచ్చి లేవదీసింది. 'గుబోమని ఏదో వాసనవచ్చి పాపమ్మకు వచ్చినంతపనైంది. పరుగున వెళ్లి డాక్టర్‌తో చెప్పింది. డాక్టర్ పర్సును పంపించాడు. ఇద్దరూ నళినిని జాగ్రత్తగా మంచంమీద పడుకోబెట్టారు. పాపమ్మ నళిని తల నిమురుతూ "ఏమిటమ్మా ఇది?" అంది.

నళిని మంచంమీంచి లేవబోయి తిరిగి పడిపోయింది. "మందు. తెలిసిందా? నా ఇష్టం. వ్యభిచారం నాకు మహా ఇష్టం. నేను చేసే వ్యభిచారం త్రాగుడు త్రాక్కపోతే భరించలేను" అన్న నళిని మాటలు గుమ్మం బయట ఉన్న డాక్టర్‌కు స్పష్టంగా వినిపించాయి.

తెల్లవారింది. కాఫీ పట్టుకువచ్చిన పాపమ్మకు మంచంమీద నళిని కనిపించలేదు. మేడంతా వెతికింది. ఎక్కడా లేదు. ఇవ్వాట్టే తెరుచుకొనిఉంది. షెడ్‌లో కారు లేదు.

• • •

రాజాబాబు వెళ్లిపోయిన తర్వాత చెళ్ళుమన్న చెంపమీద దెబ్బ గుర్తుకొచ్చి పన్నెండు సంవత్సరాలనాటి కథ అంతా జ్ఞప్తికి తెచ్చుకున్నాడు డాక్టర్.

భళ్లుమని తెరుచుకున్న తలుపుల శబ్దానికి ఛాపిట్లో తల్లిపాలు త్రాగుతున్న ఇరవైరోజుల పసిగుడ్డు ఉలిక్కిపడి బిగిసిపోయింది.

రౌద్రమూర్తి రాజాబాబు తిరిగి తలుపులు మూశాడు. అక్కడినుండి తూలుతూ తన గదిలోకి వెళ్లాడు. గదిలో బెడ్‌రూమ్ బల్బు వెలుగుతున్నది. అది కంటికి కనిపించగానే ఒళ్ళు మండింది. స్విచ్ ఆఫ్‌చేసి కుర్చీలో కాస్సేపు కూర్చొని, ఎందుకో అద్దంలో తన మొహం చూసుకున్నాడు. తన అందం అందులో కనిపించలేదు. పిడికిలి గట్టిగా బిగించి బలం కొద్దీ గుద్దాడు. అద్దం ముక్కలయిగా మారి క్రిందకు జారి ప్రేము మిగిలింది.

వెంటనే నాలుగు స్విచ్‌లూ వరుసగా ఆన్ చేశాడు. గదంతా బ్రహ్మాండమైన వెలుగుతో నిండిపోయింది. తిరిగి ముఖాన్ని ప్రేములో చూసుకున్నాడు. ఈసారికూడా కనిపించకపోవడంతో కోపం అవధులు దాటింది. ప్రేమును స్టాండులోనుంచి పైకెత్తి రేడియోను పెట్టె

గట్టిగా కొట్టాడు. 'చచ్చావా....చావు' అను కున్నాడు మనసులో. ఫ్రేము విరిగి ప్రక్కన పడిపోయింది.

రేడియో ఆన్‌చేశాడు. లోపల బల్బు వెలగ లేదు. గదిలో వెలుగులో ఈ వెలుగు కనిపించడం లేదనుకున్నాడు. మెయిన్‌స్విచ్ ఆఫ్‌చేసి రేడియో లోకి చూశాడు. బల్బు వెలగలేదు. ఈరోజు ప్రపంచమంతా ఎదురు తిరిగిందనుకున్నాడు. ఈసారి కోపం హిమాలయాలను దాటి పోయింది. రెండు చేతులతోనూ రేడియోను పైకెత్తి నిలువునా వణికిపోతూ బలాన్నంతా కూడగట్టుకొని గట్టిగా విసరికొట్టాడు చీకట్లో.

"అమ్మా...." అన్న పెద్దమూలుగు, 'భళ్లు' మన్న ధ్వని వినిపించాయి.

పడుతూ, లేస్తూ చావిట్లోకి రాబోయాడు. గుమ్మం ముందు కాలికేదో అడ్డంగా తగిలి, తూలిపోయి, ఆ విసురుకు చావిట్లో ఉన్న మంచంమీద పడిపోయాడు. మగతగా కళ్లు మూసుకున్నాయి. స్వేచ్ఛగా నిద్రపోయాడు.

ఎక్కడో దూరంగా కోడి కూసింది. కను రెప్పలు కాస్త బరువుగా తెరుచుకున్నాయి. అతనికేదో వడ్డక్రింద చల్లగా తగిలింది. మెల్లగా పైకిలేచి చూశాడు. ఇంకా చీకటిగా ఉంది. సరిగా ఏమీ కనిపించలేదు. చెయ్యిపెట్టిచూశాడు.

వేలికి చల్లగానూ, దూదిముద్దలా తగిలింది. మంచంమీదనుండి ఛివాలున లేచి గోడ ప్రక్కకు వెళ్లి స్విచ్‌మీద చెయ్యి వేశాడు. అప్పటికే అది ఆన్ చేసి ఉంది. లైటు వెలగలేదు. తొందరగా తన గదిలో కెళ్లబోయాడు. కాలి కేదో తగిలి కాలితోనే తడిమి చూశాడు. వెంటనే తన గదిలోకివెళ్లి స్విచ్‌లన్నీ చూశాడు. అన్నీ ఆన్ చేసి ఉన్నాయి. ఒక్కలైటు కూడా వెలగలేదు. ప్రక్కనున్న మెయిన్‌స్విచ్‌మీద చెయ్యివేశాడు. అది ఆఫ్‌చేసి ఉంది. వెంటనే ఆన్ చేశాడు లైట్లన్నీ వెలిగాయి. గుమ్మంలోకి చూశాడు గుమ్మం ముందు అడ్డంగా భార్య పడి ఉంది ప్రక్కగా అన్నం చెల్లాచెదరై కంచం బో పడి ఉంది. ఆమెను దాటి చావిట్లో కెళ్లి మం మీదకు చూశాడు. కెవ్వుమని పెద్ద గావు పేసి రెండు కళ్లూ చేతులతో గట్టిగా మూ కున్నాడు. ఆ దృశ్యం చూడలేక చావిట్లో లై ఆఫ్ చేశాడు.

భార్య చెయ్యి పట్టుకొని పరీక్షించాడు. ప పనిచేస్తున్నది. భార్యను భుజంమీద వేసుకి బయటికి పరుగెత్తాడు.

తలుపు దబదబా బాదాడు. బయట లై వెలిగింది. తలుపు తెరుచుకుంది. ఎదుర రాజాబాబును చూసి "నీకు వైద్యం చెయ్య రాత్రి చెప్పానుగా..." అన్నాడు డాక్టర్.

"డాక్టర్... నాకు కాదు! నా భార్యకు..

రాజాబాబు రెండుచేతులూ జోడించి నమః రించాడు. డాక్టర్ బయటకు చూశాడు. బయ అరుగు మీద ఒక స్త్రీ వెల్లకిలా శవప్రాయం పడి ఉంది. ఆమెను చూడగానే రెండు పంచ

---

## కుమారి కోడూరి కౌసల్యాదేవి
### రచించిన నవల
# 'శంఖు తీర్థం'
### ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
## *1963 డిసెంబరు 11 వ తేదీ సంచిక*
నుంచి సీరియల్‌గా

ప్రచురింప బడుతుందని

తెలియపరచడానికి ఆనందిస్తున్నాము

* ——— * ——— *

## మరొక కొత్త సీరియల్
### 'వాచస్పతి' రచించిన నవల
# 'అంతస్తులూ, అంతఃకరణాలూ'
## *1963 డిసెంబరు 18 వ తేది సంచిక*
నుంచి పాఠకులకు

అందజేయగలము

## శీర్షిక

టీ దెబ్బలకు కొదవా?" అన్నది న రాజు కేవలం దండనీతినే వచ్చినట్టు ప్రవర్తించడంవల్ల ం సహజం.

రాజు'కు హృదయం ఉంది. నసు సామాన్య మానవులది. ్యలు పూర్వాపర విరుద్ధంగా ాయి. కాని, ఆ విరోధంలోనే ్నతమైన హాస్యమూ.

క వారపత్రిక 1963 డిసెంబరు చి 'చిట్టిరాజు' చిలిపిపనులు

ఎడిటర్

రాల క్రితం దృశ్యం జ్ఞప్తికి వచ్చి గుండె ఝల్లు మంది.

• • •

డాక్టర్ ఇంటిముందు పెద్దఎత్తున పందిరి వేసి ఉంది. మంగళవాద్యాలు మ్రోగుతున్నాయి. తన ముద్దుల కుమార్తె మెడలో ఒక అందమైన యువకుడు తాళికట్టాడు. డాక్టర్ ఆ దృశ్యం చూసి తనకు మిగిలిన చివరి బాధ్యత తీరిపోయిందని చెమర్చిన కళ్లను తుడుచుకుంటూ బయటకివచ్చాడు. ప్రహరి గేటు ముందు ఏదో గుంపు మూగి ఉండంచూసి తొందరగా అక్కడికి వెళ్లాడు. గుంపు మధ్యలో ఒక స్త్రీ వెల్లకిలా పడి ఉంది. డాక్టర్ ఆమె చేతిని పరీక్షించాడు. వెంటనే అక్కడివారితో ఆమెను పట్టించుకొని ఎమర్జన్సీ రూముకు తీసుకువెళ్లాడు. వెంటనే తొందరగా రఘూ దగ్గరకు వెళ్లి—

"ఎవరో స్త్రీ నాయనా... సీరియస్ పొజిషన్‌లో ఉంది. లోపలకు తీసుకొచ్చాను. ఇక్కడి వ్యవహారాలు నేను చూస్తూ ఉంటాను. నువ్వెళ్లు" అంటూ రఘూను పంపించాడు.

రఘు ఆమెకు వరుసగా ఎనిమిది ఇంజక్షన్లు ఇచ్చాడు. గంట తరువాత ఆమె కొద్దిగా కదిలింది. మరో రెండు ఇంజక్షన్లు వెంటనే ఇచ్చాడు.

పది నిమిషాల తర్వాత ఆమె కళ్లు తెరిచింది. ఎదురుగా మసగ్గా ఎవరో కనిపించగానే కనురెప్పలు గట్టిగా మూసి తెరిచింది. నవ్వుతూ రఘు కనిపించాడు. రఘు ముఖంలోకి సూటిగా చూసింది. ఆమె పెదవులు వణికాయి. కళ్లల్లో నీళ్లు నిల్చాయి. ఏదో మాట్లాడబోయి, మాట్లాడలేక తల ప్రక్కగా త్రిప్పుకుంది.

"ఫర్వాలేదమ్మా.... భయపడకు..." అన్నాడు రఘు. ఆ స్త్రీమూర్తి ఆనందంపట్ట లేకపోయింది.

"రఘూ...!" అంది నెమ్మదిగా.

రఘు ఆమె మొహంలోకి సూటిగా చూశాడు.

"నన్ను గుర్తుపట్టావా బాబూ?" అంది.

రఘు ఏదో ఆలోచిస్తూ తల అడ్డంగా త్రిప్పాడు. ఆమె కళ్లు గట్టిగా మూసుకొని,

"మీ అమ్మను నాయనా...." అంది వణుకుతూ. రఘు వళ్లు ఝల్లుమంది. ఆమె కళ్లల్లో కళ్లుపెట్టి తీక్ష్ణంగా చూశాడు. అతికష్టం మీద నళిని గుర్తుకు వచ్చింది.

రఘు కళ్లనీళ్లతో ఆమె ముఖం పూర్తిగా తడిసిపోయింది. రఘు పరుగున వెళ్లి తండ్రిని తీసుకువచ్చాడు.

"ఎవరో గుర్తు పట్టండి నాన్నా...." అన్నాడు ఆమెను చూపిస్తూ.

శరీరం పూర్తిగా క్షీణించి మాసిన గుడ్డలలో ఎముకల గూడులా ఉంది. కళ్లు లోతుకుపోయి ఆరిపోయే జ్యోతిలా మిణుకుమిణుకుమంటున్నాయి. పెదవులు తెల్లగా పాలిపోయి అందవికారంగా ఉన్నాయి. నేత్రద్వయాలనుండి నీటిధారలు నిరసంగా ప్రవహిస్తున్నాయి. స్వేదబిందువులతో నిండిన నుదురు కుంకుమబొట్టు లేక మూగవోయింది.

# సాలెగూడు

జీవచ్ఛవంలా ఉన్న ఆమెను గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న తండ్రితో, "గుర్తించారా నాన్నా...?" అన్నాడు రఘు.

డాక్టర్ కాస్సేపాగి "నాకు గుర్తుకు రావడం లేదు నాయనా—" అన్నాడు.

ఆ మాటతో ఆమె నేత్రాలు గట్టిగా మూసుకుంది.

"మా అమ్మ నాన్నా..." అన్నాడు రఘు.

డాక్టర్ తలమీద పిడుగు పడ్డట్టయింది.

"ఏమండీ....!" నళిని గొంతు వణికింది. డాక్టర్ ఆమె దగ్గరకంటూ వెళ్లాడు. డాక్టర్ చేతిని తనచేతిలోకి తీసుకొంది నళిని.

"ఇప్పుడైనా గుర్తించారా?" అంది నీరసంగా. డాక్టర్ కొద్దిక్షణాలు మౌనం వహించి—

"నళినీ!" అన్నాడు నెమ్మదిగా.

"అవును. కడసారిగా మిమ్మల్ని చూడాలని వచ్చాను. భగవంతుడు నా కా భాగ్యం కలిగించాడు. ఇక నేను బ్రతకను. పోయేముందు మిమ్మల్ని ఒక్కటి అడుగుతాను. చెబుతారా....?" అంది ఎంతో ఆత్రుతగా.

డాక్టర్ తల త్రిప్పాడు.

"ఇప్పుడు నన్ను మీభార్యగా స్వీకరిస్తారా..?"

డాక్టర్‌కి దుఃఖం సముద్రంలా పొంగుకు వచ్చింది.

"తప్పకుండా నళినీ...!" అన్నాడు.

వయ్యారం

చిత్రం—ఎన్. ఆదిమూర్తి (ఐక్కరాయ సముద్రం)

"ఆపేరు పెట్టి నన్ను పిలవకండి. మనసారా ఒక్కసారి నన్ను లక్ష్మీ అని పిలవండి..." అంది ఏడుస్తూ. డాక్టర్‌కు నేత్రాలనుండి ఏకధారగా నీరు కారుతున్నది.

"అలాగే లక్ష్మీ..." అన్నాడు వణికిన కంఠంతో.

"చచ్చిపోయేముందు నన్ను క్షమించానని నాకు మాట ఇవ్వండి."

"లక్ష్మీ, పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం లేదు. నిన్ను నేనే కాదు, లోకంకూడా క్షమిస్తుంది."

ఆమె తృప్తిగా కళ్ళుమూసుకుంది.

"ఎవరెవర్నో నాశనం చేస్తానంటూ చివరికి నువ్వే నాశనమయ్యావు.లక్ష్మీ." డాక్టర్ గట్టిగా అరిచాడు.

• • •

ఏదో ఆలోచిస్తున్న డాక్టర్‌తో, "డాక్టర్... నా భార్యకుకూడా వైద్యం చేయరా...." అన్నాడు గట్టిగా రాజాబాబు. రాజాబాబు కేకతో డాక్టర్ తేరుకొని, వెంటనే ఆమెను లోపలకు తీసుకు వెళ్లాడు.

పూర్తిగా తెల్లవారింది. డాక్టర్ బయటికి వచ్చాడు.

"డాక్టర్! నాభార్య...." ఎంతో ఆత్రుతగా అడిగాడు రాజాబాబు.

"తప్పకుండా బ్రతుకుతుంది" అన్నాడు డాక్టర్ నవ్వుతూ.

రాజాబాబు నేత్రాలు ప్రప్రథమంగా చెమ్మగిల్లాయి. డాక్టర్ మొహం చూడలేక తల దించుకున్నాడు. డాక్టర్ రాజాబాబు భుజంమీద చెయ్యివేసి, "రాజాబాబూ! నీకుకూడా వైద్యం ప్రారంభించనా...." అన్నాడు.

రాజాబాబు జాలిగా చూశాడు. "నాకు చెయ్యనన్నారుగా..." అన్నాడు.

"అది అప్పటిమాట..."

"మనసు మార్చుకున్నారా....?"

"అవును.."

"ఎందుకు?"

"నీవు మారావు కనుక."

"ఎలా గ్రహించారు?"

"నువ్వు నీభార్యకోసం రెండు చేతులూ జోడించి నమస్కరించినప్పుడు."

డాక్టర్ కళ్లల్లోకి సూటిగా చూశాడు రాజాబాబు.

"చూడు, రాజాబాబూ...! మంచి హృదయాన్ని అర్థం చేసుకోవడం మహాకష్టం" అన్నాడు డాక్టర్ నవ్వుతూ.

రాజాబాబు డాక్టర్ కాళ్లమీదపడి ఏడ్చాడు. డాక్టర్ రాజాబాబును లేవనెత్తి అతని భార్యను చూపించడానికి లోపలకు తీసుకువెళ్లే సమయంలో గుమ్మం మూలగా ఉన్న సాలెగూడు అప్పుడు వీచిన గాలికి పటాపంచలై అందులో చిక్కుకున్న చిన్న కీటకం ఆనందంగా ఎగిరిపోవడంచూసి చిన్నగా నవ్వుకున్నాడు. ★